# Visit of Foreign Secretary to Europe

October 28, 2020

# విదేశాంగ కార్యదర్శి యూరప్ పర్యటన

అక్టోబర్ 28, 2020

విదేశాంగ కార్యదర్శి శ్రీ హర్ష వర్ధన్ శ్రింగ్లా 29 అక్టోబర్ 2020 నుంచి 4 నవంబర్ 2020 వరకు ఫ్రాన్స్, జర్మనీ మరియు యునైటెడ్ కింగ్డమ్‌లలో పర్యటించనున్నారు. ఫ్రాన్స్, జర్మనీ మరియు యూకేలు భారత్‌కు వ్యూహాత్మక భాగస్వాములు అలాగే భారత్‌తో అత్యంత సన్నిహిత మరియు ఎంతో మెరుగైన సంబంధాలు కలిగిన దేశాలు. బహుళ కోణాలతో కూడిన ద్వైపాక్షిక సంబంధాలను కలిగి ఉండటంతో పాటు ఇవి శరవేగంగా వృద్ధి చెందాయి.

ఈ పర్యటన సందర్భంగా, విదేశాంగ కార్యదర్శి ద్వైపాక్షిక సంబంధాలను సమీక్షించనున్నారు అలాగే పరస్పర ప్రయోజనాలు కలిగిన విషయాలను చర్చించడంతో పాటు తన సహచరులు మరియు చర్చల్లో పాల్గొనే ఇతర కీలక సభ్యులతో భారతీయ అభిప్రాయాలను పంచుకోనున్నారు. ఈ మూడు దేశాలకు చెందిన వ్యాపారవేత్తలు, విద్యావేత్తలు, మేధావులు మరియు మీడియా వర్గాలతో కూడా ఆయన మాట్లాడనున్నారు. ప్రస్తుతం ప్రపంచాన్ని వణికిస్తున్న కరోనా మహమ్మారి మరియు దాని పర్యావసానాలను ఎదుర్కొనే విషయంలో అంతర్జాతీయ సహకారంపై విదేశాంగ కార్యదర్శి చర్చించనున్నారు.

ఫ్రాన్స్, జర్మనీ, యూకేలతో భారత్ సంబంధాలు అనేవి సహకారాత్మక ప్రజాస్వామ్య విలువల పునాదిగా రూపుదిద్దుకున్నాయి అలాగే సుస్థిరమైన అభివృద్ధి మరియు పర్యావరణ మార్పులు వంటి అంశాల్లో సారూప్య ప్రయోజనాల గురించి మంచి అవగాహన కలిగి ఉన్నాయి. ఈ దేశాలతో భారత్‌కు అత్యంత గణనీయమైన వాణిజ్య మరియు వ్యాపార సంబంధాలు ఉన్నాయి అలాగే భారీగా పెట్టుబడి ప్రవాహాలు కూడా నెలకొన్నాయి. వివిధ అంశాలపై బహుపాక్షిక మరియు బహుళపక్ష వేదికల్లో ఈ దేశాలతో భారత్ సన్నిహితంగా కలిసి పనిచేస్తోంది.

పటిష్టమైన మరియు సంస్కరించిన బహుపాక్షికత వంటి వాటిపై భారత్ ప్రాధాన్యతలు, ఐక్యరాజ్యసమితి భద్రతా మండలిలో రానున్న తాత్కాలిక సభ్యత్వ కాలంతో సహా తన బహుపాక్షిక మరియు బహుళపక్ష సంప్రదింపులను విస్తృతం చేయడం, అలాగే స్వేచ్ఛాయుత, బహిరంగ మరియు సమ్మిళిత ఇండో-పసిఫిక్ విషయంలో భారత్ నిబద్ధతపై కూడా విదేశాంగ కార్యదర్శి చర్చించనున్నారు.

కోవిడ్ మహమ్మారి కారణంగా పరిమితులు నెలకొన్నప్పటికీ, అంతర్జాతీయ సంప్రదింపుల కొనసాగింపునకు సంబంధించి భారత్ చేపడుతున్న చర్యలు మరియు దౌత్యపరమైన చర్చల్లో భాగంగా విదేశాంగ కార్యదర్శి ఈ దేశాల్లో పర్యటించనున్నారు.

**న్యూఢిల్లీ**
**అక్టోబర్ 28, 2020**

DISCLAIMER: This is an approximate translation. The original is available in English on MEA’s website and may be referred to as the official press release.